https://teluguislam.net



# బహుదైవత్వ సిఫారసు భావనలన్నీ బూటకాలే!

**6వ అంశం :** ప్రళయదినాన బహుదైవత్వ విశ్వాసుల గురించి సిఫారసు చేసే వారెవరూ ఉండరు.

﴿ وَ ذَكِّرْ بِهِ أَنْ تُبْسَلَ نَفْسٌ بِمَا كَسَبَتْ لَيْسَ لَهَا مِنْ دُوْنِ اللهِ وَلِيٌّ وَّ لاَ شَفِيْعٌ وَ إِنْ تَعْدِلْ كُلَّ عَدْلٍ لاَّ يُؤْخَذْ مِنْهَاO﴾ (70:6)

"ప్రవక్తా! ఈ ఖురానును వినిపించి (ప్రజలకు) హితబోధ చెయ్యి. హెచ్చరిక చేస్తూ ఉండు. ఎందుకంటే, ఏ వ్యక్తీ తాను చేసిన చేష్టల దుష్ఫలితంలో చిక్కుకోకూడదు. అది కూడా అల్లాహ్ నుండి రక్షించగల సహాయకుడూ, రక్షకుడూ, ఇంకా సిఫారసు చేసేవాడూ ఎవడూ లేని స్థితిలో. ఇంకా అతడు సాధ్యమైన ప్రతిదానినీ పరిహారంగా ఇచ్చి విడుదల కావాలని కోరినా, అది కూడా అతడి నుండి స్వీకరించబడని స్థితిలో". *(సూరె అన్ఆమ్:70)*

﴿ يٰاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْآ اَنْفِقُوْا مِمَّا رَزَقْنٰكُمْ مِّنْ قَبْلِ أَنْ يَّأْتِىَ يَوْمٌ لاَ بَيْعٌ فِيْهِ وَ لاَ خُلَّةٌ وَّ لاَ شَفَاعَةٌ وَالْكٰفِرُوْنَ هُمُ الظّٰلِمُوْنَ O﴾ (254:2)

"విశ్వసించిన ప్రజలారా! క్రయవిక్రయాలు కూడా జరగని, మైత్రీ ఉపయోగపడని, సిఫారసు కూడా చెల్లని, ఆ (చివరి) దినము రాకపూర్వమే, మేము మీకు ప్రసాదించిన సిరిసంపదల నుండి (మా మార్గంలో) ఖర్చు పెట్టండి. వాస్తవంగా అవిశ్వాసమార్గం అవలంబించే వారే దుర్మార్గులు." *(సూరె బఖర:254)*

﴿ وَ اتَّقُوْا يَوْمًا لاَّ تَجْزِىْ نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْئًا وَّ لاَ يُقْبَلُ مِنْهَا عَدْلٌ وَّ لاَ تَنْفَعُهَا شَفَاعَةٌ وَّ لاَ هُمْ يُنْصَرُوْنَ O﴾ (123:2)

"భయపడండి ఆ దినానికి-ఆ నాడు ఎవరూ ఎవరికీ ఏ మాత్రమూ ఉపయోగపడరు. ఎవరినుండీ పరిహారం స్వీకరించబడదు. ఏ సిఫారసూ ఎవరికీ లాభకరం కాదు. ఇంకా ఈ అపరాధులకు ఎక్కడ నుండీ ఏ సహాయమూ లభించదు." *(సూరె బఖర:123)*

﴿ فَمَا تَنْفَعُهُمْ شَفَاعَةُ الشّٰفِعِيْنَ O﴾ (48:74)

"తీర్పు దినంనాడు సిఫారసు చేసేవారి సిఫారసు వారికి (అంటే బహుదైవారాధకులకు) ఏ మాత్రం ఉపయోగపడదు." *(ముద్దస్సిర్:48)*

https://teluguislam.net



**7వ అంశం : ఎంత పెద్ద మహాత్ముడయినా దేవుడు శిక్షించదలచిన వారి గురించి సిఫారసు చేయటానికి సాహసించలేడు**

﴿ وَ اَنْذِرْهُمْ يَوْمَ الْاٰزِفَةِ اِذِ الْقُلُوْبُ لَدَى الْحَنَاجِرِ كٰظِمِيْنَ مَا لِلظّٰلِمِيْنَ مِنْ حَمِيْمٍ وَّ لَا شَفِيْعٍ يُّطَاعُ ۝﴾ (18:40)

"ఓ ప్రవక్తా! దగ్గరపడిన ఆ రోజును గురించి వారిని భయపెట్టు. అప్పుడు గుండెలు గొంతులకు అడ్డం పడుతూ ఉంటాయి. ప్రజలు దుఃఖాన్ని దిగమ్రింగి మౌనంగా నిలబడి ఉంటారు. దుర్మార్గులకు ఆప్తమిత్రుడుగానీ, మాట చెల్లుబడి అయ్యే సిఫారసుదారు గానీ ఎవ్వడూ ఉండడు." *(సూరె మూమిన్:18)*

﴿اَللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ مَا لَكُمْ مِّنْ دُوْنِهٖ مِنْ وَّلِيٍّ وَّ لَا شَفِيْعٍ اَفَلَا تَتَذَكَّرُوْنَ ۝﴾ (4:32)

"ఆకాశాలనూ, భూమినీ, వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులనూ ఆరు రోజులలో సృష్టించిన వాడు, దాని తరువాత అధికార పీఠాన్ని అధిష్టించినవాడు అల్లాహ్‌యే. ఆయన తప్ప మిమ్మల్ని ఆదుకునేవాడూ, మీకు సహాయం చేసేవాడూ ఎవడూ లేడు. అలాంటప్పుడు మీరు ఆలోచించరెందుకని?" *(సూరె సజ్‌దహ్:4)*

﴿ يَوْمَ لَا تَمْلِكُ نَفْسٌ لِّنَفْسٍ شَيْئًا وَ الْاَمْرُ يَوْمَئِذٍ لِّلّٰهِ ۝﴾ (19:82)

"ఆ రోజున ఏ మనిషి కొరకూ ఏదైనా చెయ్యటమనేది ఎవరికీ సాధ్యం కాదు. ఆనాడు తీర్పు ఇచ్చే అధికారం పూర్తిగా అల్లాహ్ చేతుల్లోనే ఉంటుంది.' *(సూరె ఇన్ఫితార్:19)*

**8వ అంశం :** ప్రళయదినాన బహుదైవారాధకులు తమ సిఫారసుదారుల్ని వెతుక్కుంటారు. కాని వారికి ఒక్క సిఫారసుదారూ కనిపించడు.

﴿ يَوْمَ يَاْتِيْ تَاْوِيْلُهٗ يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ قَدْ جَآءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا لَنَآ اَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِيْ كُنَّا نَعْمَلُ قَدْ خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَ ضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ۝﴾ (53:7)

"ముగింపు వచ్చే రోజున దానిని నిర్లక్ష్యం చేస్తూ వచ్చినవారే ఇలా అంటారు: యథార్థంగానే మా ప్రభువు పంపిన ప్రవక్తలు సత్యం తీసుకొని వచ్చారు. అయితే మా కొరకు సిఫారసు చేయటానికి, సిఫారసుదారులెవరైనా మాకు లభిస్తారా? లేదా మేము మళ్ళీ తిరిగి పంపబడగలమా? పూర్వం మేము చేస్తూ ఉండిన దానికి బదులుగా, ఇప్పుడు మరొక పద్ధతి ప్రకారం పనిచేసి చూపించటానికి? -వారు తమను తాము నష్టంలో పడవేసు కున్నారు. వారు సృష్టించిన అసత్యాలు సమస్తమూ ఈ రోజు వారి నుండి తప్పుకున్నాయి."

*(సూరె ఆరాఫ్:53)*

https://teluguislam.net



**9వ అంశం:** తమ సిఫారసుని అంగీకరించమని దేవుణ్ణి బలవంతపెట్టగలిగే అభిమాన దాసులెవరూ యావత్తు సృష్టిలోనే లేరు.

﴿ وَ اَنْذِرْ بِهِ الَّذِيْنَ يَخَافُوْنَ اَنْ يُّحْشَرُوْا اِلٰى رَبِّهِمْ لَيْسَ لَهُمْ مِّنْ دُوْنِهٖ وَلِيٌّ وَّ لَا شَفِيْعٌ لَّعَلَّهُمْ يَتَّقُوْنَ ۝﴾ (51:6)

"ప్రవక్తా తమ ప్రభువు ముందు ఆయన తప్ప తమకు అండగా నిలిచి, సహాయం చేసే (అధికారం గల) వాడుగానీ, లేదా తమకొరకు సిఫారసు చేసేవాడుగానీ ఎవడూ ఉండని స్థితిలో ఎప్పుడైనా హాజరు కాలసివస్తుందని భయపడుతూ ఉండేవారికి నీవు దీని (ఖురాన్) ద్వారా ఉపదేశించు. బహుశా వారు (ఈ ఉపదేశం వల్లనైనా జాగరూకులై) భయభక్తుల వైఖరి అవలంబిస్తారేమో!" *(సూరె అన్ఆమ్:51)*

﴿ اَ فَمَنْ حَقَّ عَلَيْهِ كَلِمَةُ الْعَذَابِ اَفَاَنْتَ تُنْقِذُ مَنْ فِى النَّارِ ۝﴾ (19:39)

"ప్రవక్తా! శిక్షా నిర్ణయం రూఢి అయిపోయిన వ్యక్తిని ఎవడు రక్షించగలడు? అగ్ని (నరకం) లో పడిపోయిన వాణ్ణి నీవు రక్షించగలవా?" *(సూరె జుమర్:19)*

﴿ ءَ اَتَّخِذُ مِنْ دُوْنِهٖ اٰلِهَةً اِنْ يُّرِدْنِ الرَّحْمٰنُ بِضُرٍّ لَّا تُغْنِ عَنِّىْ شَفَاعَتُهُمْ شَيْئًا وَّ لَا يُنْقِذُوْنِ ۝﴾ (23:36)

"ఆయన (అల్లాహ్)ను కాదని నేను ఇతరులను ఆరాధ్యులుగా చేసుకోవాలా? వాస్తవానికి ఒకవేళ కరుణామయుడైన దేవుడు నాకేదయినా నష్టం కలిగించదలిస్తే నాకు వారి సిఫారసు ఏ విధంగానూ ఉపయోగపడదు, వారు నన్ను విడిపించనూ లేరు."
*(సూరె యాసీన్:23)*

**10వ అంశం :** ప్రజలు స్వయంగా ఊహించుకుంటున్న సిఫారసుదారులు ప్రళయదినాన ఎవరికీ ఎలాంటి ప్రయోజనాన్నీ చేకూర్చలేరు.

﴿ اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ شُفَعَآءَ قُلْ اَوَلَوْ كَانُوْا لَا يَمْلِكُوْنَ شَيْئًا وَّ لَا يَعْقِلُوْنَ ۝﴾ (43:39)

"దేవుణ్ణి వదలిపెట్టి వారు ఇతరులను సిఫారసుదారులుగా చేసుకున్నారా? వారికి ఇలా చెప్పు, "వారికి కించిత్తు అధికారం ఉన్నా లేకపోయినా, వారికి అవగాహన ఉన్నా లేకపోయినా వారు సిఫారసు చేయగలరా?" *(సూరె జుమర్:43)*

**11వ అంశం :** ప్రళయదినాన బహుదైవారాధకులు స్వయంగా తమ విశ్వాసాలన్నీ పనికిరాకుండా పోయాయని ఒప్పుకుంటారు.

https://teluguislam.net



﴿ تَاللهِ إِنْ كُنَّا فِيْ ضَلَلٍ مُّبِيْنٍ ○ إِذْ نُسَوِّيْكُمْ بِرَبِّ الْعٰلَمِيْنَ ○ وَ مَآ أَضَلَّنَآ إِلاَّ الْمُجْرِمُوْنَ ○ فَمَا لَنَا مِنْ شٰفِعِيْنَ ○ وَ لاَ صَدِيْقٍ حَمِيْمٍ ○ فَلَوْ أَنَّ لَنَا كَرَّةً فَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ○﴾ (102-97:26)

"దేవుని సాక్షిగా చెబుతున్నాము. సకల లోకాల ప్రభువుతో సమానమైన స్థానాన్ని మీకు ఇచ్చినప్పుడు మేము స్పష్టమైన మార్గ భ్రష్టత్వానికి గురి అయ్యాము. మమ్మల్ని మార్గం తప్పించిన వారు నిజంగానే అపరాధులు. ఇప్పుడు మాకు సిఫారసు చేసేవాడుగానీ, ప్రాణస్నేహితుడు గానీ ఎవడూ లేడు. అయ్యో! ఒకసారి మళ్ళీ (ప్రపంచానికి) మరలి వెళ్ళే అవకాశం మాకు దొరికితే, మేము తప్పకుండా విశ్వాసులమవుతాము." *(సూరె షుఅరా 26 : 102)*

﴿وَ يَوْمَ تَقُوْمُ السَّاعَةُ يُبْلِسُ الْمُجْرِمُوْنَ ○ وَ لَمْ يَكُنْ لَّهُمْ مِّنْ شُرَكَآئِهِمْ شُفَعٰؤُا وَ كَانُوْا بِشُرَكَآئِهِمْ كٰفِرِيْنَ ○﴾(13-12:30)

"ఆ గడియ నెలకొన్న నాడు, అపరాధులు దిగ్భ్రమకు లోనవుతారు. వారు అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టిన వారెవరూ (ఆరోజు) వారి గురించి సిఫారసు చేయరు. అప్పుడు వారు తాము కల్పించుకున్న దైవాలను సయితం తిరస్కరిస్తారు." *(సూరె జుమర్:12-13)*

**12వ అంశం :** బహుదైవారాధకుని గురించి చేయబడే సిఫారసు అతనికి ఎలాంటి ప్రయోజనాన్నీ చేకూర్చజాలదు

عَنْ أَبِيْ هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ (( يَلْقَى إِبْرَاهِيْمُ عَلَيْهِ السَّلاَمُ أَبَاهُ آزَرَ يَوْمَ الْقِيَامَةِ وَ عَلَى وَجْهِ آزَرَ قَتَرَةٌ وَ غَبَرَةٌ فَيَقُوْلُ لَهُ إِبْرَاهِيْمُ أَلَمْ أَقُلْ لَكَ لاَ تَعْصِنِيْ فَيَقُوْلُ أَبُوْهُ فَالْيَوْمَ لاَ أَعْصِيْكَ فَيَقُوْلُ إِبْرَاهِيْمُ يَا رَبِّ إِنَّكَ وَعَدْتَنِيْ أَنْ لاَ تُخْزِنِيْ يَوْمَ يُبْعَثُوْنَ فَأَيُّ خِزْيٍ أَخْزَى مِنْ أَبِي الْأَبْعَدِ؟ فَيَقُوْلُ اللهُ تَعَالَى إِنِّيْ حَرَّمْتُ الْجَنَّةَ عَلَى الْكَافِرِيْنَ ثُمَّ يُقَالُ يَا إِبْرَاهِيْمُ مَا تَحْتَ رِجْلَيْكَ فَيَنْظُرُ فَإِذَا هُوَ بِذِيْخٍ مُلْتَطِخٍ فَيُؤْخَذُ بِقَوَائِمِهِ فَيُلْقَى فِي النَّارِ .)) رَوَاهُ الْبُخَارِيُّ (1)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా తెలియచేశారు: ప్రళయదినాన హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహి) తన తండ్రి ఆజర్‌ను కలుసుకుంటారు. ఆ సమయంలోఆయన తండ్రి మొహం నల్లగా దుమ్ముకొట్టుకొని ఉంటుంది. ఇబ్రాహీం (అలైహి) తన తండ్రితో "ప్రపంచంలో ఉన్నప్పుడు, నా మాటల్ని కొట్టి పారేయకండి అని నేను మీతో చెప్పానా?" అంటారు. "సరే! ఈ రోజు నీ మాట వింటాను" అంటాడు ఆజరు. అప్పుడు హజ్రత్ ఇబ్రాహీమ్ దేవుణ్ణి ప్రార్థిస్తూ ఇలా అంటారు: "ప్రభూ! నీవు నన్ను ప్రళయదినాన పరాభవం పాలు చేయనని వాగ్దానం చేశావు కదా! కాని నా తండ్రి సీ

https://teluguislam.net



కరుణకు నోచుకోలేకపోయాడు. ఈ రోజు నాకు దీనికన్నా అవమానకరమైన విషయం ఇంకేముంటుంది".

దానికి దేవుడు "(అది సరే) కాని నా పట్ల కృతఘ్నుతా వైఖరి అవలంబించిన వారి కోసం నేను స్వర్గాన్ని నిషేధించి ఉన్నాను కదా!" అని అంటాడు. తరువాత "ఇబ్రాహీం! నీ కాళ్ళదగ్గర ఏముందో చూడు!" అని అంటాడు. ఇబ్రాహీం (అలైహి) తన ముందు చూసు కుంటారు. అక్కడ ఒక తేలు పెంటలో పొర్లాడుతూ ఉంటుంది. దాని కాళ్ళుపట్టుకొని నరకంలో పడవేయటం జరుగుతుంది. *(బుఖారీ)*★

**13వ అంశం:** సిఫారసు విషయంలో గుడ్డినమ్మకాలు గలవారిని దివ్యఖురాన్ అపహాస్యం చేస్తోంది.

﴿ وَ لَقَدْ جِئْتُمُوْنَا فُرَادٰى كَمَا خَلَقْنٰكُمْ اَوَّلَ مَرَّةٍ وَّ تَرَكْتُمْ مَّا خَوَّلْنٰكُمْ وَرَآءَ ظُهُوْرِكُمْ وَ مَا نَرٰى مَعَكُمْ شُفَعَاۗءَكُمُ الَّذِيْنَ زَعَمْتُمْ اَنَّهُمْ فِيْكُمْ شُرَكٰۗؤُا لَقَدْ تَّقَطَّعَ بَيْنَكُمْ وَ ضَلَّ عَنْكُمْ مَّا كُنْتُمْ تَزْعُمُوْنَ ۝ ﴾ (94:6)

ప్రళయదినాన దేవుడు బహుదైవారాధకులతో ఇలా అంటాడు: "ఇదిగో మేము మిమ్మల్ని మొదటిసారి ఒంటరిగా సృష్టించినట్లే ఇప్పుడు కూడా మీరు మా ముందు ఒంటరిగా హాజరయ్యారు. మేము ప్రపంచంలో మీకు ప్రసాదించినదంతా మీరు అక్కడే వదలిపెట్టి వచ్చారు. ఇప్పుడు మీ వెంట మీ పనులు నెరవేరటంలో కొంత పాత్ర ఉందని మీరు భావించిన మీ సిఫారసుదారులను కూడా మేము చూడటం లేదు. ఇప్పుడు మీ మధ్య సంబంధాలు అన్నీ తెగిపోయాయి.ఎవరిని గురించి మీరు గర్వపడేవారో వారందరూ మీకు కనుమరుగై పోయారు". *(సూరె అన్ఆమ్:94)*

★ సహీహ్ బుఖారీ సృష్టి ఆరంభ ప్రకరణం